జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

అతి వేగం, అజాగ్రత్త వల్లే అధిక ప్రమాదాలు

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్
- ముగిసిన రోడ్డు భద్రతా వారోత్సవాలు

హెల్మెట్ ధరించి బైక్ నడుపుతున్న ఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 14: అతి వేగం, అజాగ్రత్తగా వాహనాలు నడుపడం వల్లనే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల భాగస్వామ్యంతోనే వాటిని నివారించవచ్చని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, ప్రజలు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ద్విచక్రవాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించినప్పుడు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అనంతరం ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్‌స్పెక్టర్ నటేష్, ఇన్‌స్పెక్టర్ రఫీఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ రాంచంద్రం, ఎన్‌జీవో ఘన్‌శ్యాం ఓజా, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణానికి సేఫ్టీ తప్పనిసరి

మారుతీనగర్, ఫిబ్రవరి 14: వాహనదారులు సురక్షిత ప్రయాణానికి సేఫ్టీ తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ లక్ష్మీనారాయణ, ఎంవీఐ రంజిత్‌రెడ్డి సూచించారు. నెలరోజుల నుంచి చేపడుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మెట్‌పల్లి పాతబస్టాండ్‌లోని ఆటో, జీపు, ద్విచక్రవాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ-2 రషీద్, ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

భార్య, కొడుకు కనిపించడం లేదని 100కు డయల్

- సాంకేతికత ఆధారంగా ఆరు గంటల్లో గుర్తింపు

మల్యాల, ఫిబ్రవరి 14: భార్యాభర్తలు కుటుంబ సమస్యల కారణంగా గొడవ పడ్డారు. దీంతో అలిగిన భార్య తన కొడుకును తీసుకుని చెప్పాపెట్టకుండా ఇంట్లో నుంచి వెళ్లి పోయింది. దీంతో బాధితుడు తన భార్య, కొడుకు కనిపించడం లేదని అర్ధరాత్రి '100'కు డయల్ చేశాడు. సాంకేతికత ఆధారంగా పోలీసులు ఆరు గంటల్లో వారిని గుర్తించి కుటుంబసభ్యులకు అప్పజెప్పారు. వివరాల్లోకి వెళ్తే... మల్యాల మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన దంపతులు వ్యవసాయం చేస్తుంటారు. కాగా మంగళవారం దంపతులిద్దరూ గొడవపడ్డారు. దీంతో భార్య, కొడుకు సాయంత్రం నుంచి కనబడలేదు. తెలిసిన వారి వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో అర్ధరాత్రి బాధితుడు '100'కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీస్ కంట్రోల్ రూం నుంచి మల్యాల బ్లూకోర్టు పోలీసులకు సమాచారం రావడంతో సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు కుమార స్వామి, రహీం, సిబ్బంది మహిళా మొబైల్ నంబర్‌ను సేకరించారు. కనిపించకుండా పోయిన ఆరు గంటల్లోగా సాంకేతిక పరిజ్ఞానంతో వారిని గుర్తించి జగిత్యాలలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం బాధితుడికి భార్య, కొడుకును అప్పగించారు. తక్షణమే '100' డయల్‌కు స్పందించిన పోలీస్ సిబ్బందిని సీఐ దామోదర్‌రెడ్డి అభినందించారు.

ఆవోపా అధ్యక్షుడిగా మహేశ్

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 14: పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోటగిరి మహేశ్‌ను జిల్లా అధ్యక్షుడు రాజేషుడి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యదర్శిగా బుద్దుకూరి శ్రీమన్నారాయణ, కోశాధికారిగా నీలి సంతోష్ ప్రమాణ స్వీకారం చేశారు. కాగా సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ రాష్ట్ర మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేశ్, కార్యదర్శి కట్కం రాజేశ్, నాయకులు పబ్బ శ్రీనివాస్, మోటూరి శ్రీనివాస్, నవీన్, శ్రీకాంత్, సభ్యులున్నారు.

ఆర్థిక సాయం

మేడిపల్లి, ఫిబ్రవరి 14: భీమారం మండల కేంద్రానికి చెందిన దయ్య సురేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న సురేశ్ మిత్రులు స్పందించి బుధవారం రూ.20 వేల ఆర్థిక సహాయం మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

BUILDING FOR SALE

★గోదావరిఖని జిఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412

CHANGE OF NAME

★I, AYESHA BATOOL, D/o. Syed Gouse, R/o. 3-6-395, Subash Nagar, Karimnagar, TS. Changed My Name as AYESHA BATHUL, D/o. Syed Gouse.
NT-311754

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఫలించిన వ్యూహం వీగిన అవిశ్వాసం

- జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానాన్ని నిలబెట్టుకున్న బీఆర్ఎస్
- సమావేశానికి కౌన్సిలర్లు గైర్హాజరు
- ముందస్తుగానే ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ జోక్యంతో సమసిన వివాదం

మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానానికి హాజరైన కౌన్సిలర్లు, అధికారులు

జగిత్యాల, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌పై తీర్మానించిన అవిశ్వాసం వీగిపోయింది. అంతర్గత వివాదానికి తెరపడింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ వ్యూహం ఫలించింది. బుధవారం జరిగిన సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో బలపరీక్ష ఊసేలేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న బోగ శ్రావణి గతేడాది చైర్‌పర్సన్, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా ఉన్న గోలి శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. కాగా, గత నెలలో గోలి శ్రీనివాస్ తనకు ఇన్‌చార్జి చైర్మన్ బాధ్యతల నుంచి మినహాయించాలంటూ, జిల్లా అదనపు కలెక్టర్‌కు నివేదించారు. ఇదే టైంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌పై అవిశ్వాసం పెడుతూ, దాదాపు 30 మంది కౌన్సిలర్లు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో బుధవారం జగిత్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశ మందిరంలో అవిశ్వాసానికి సంబంధించిన సమావేశం నిర్వహించనున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

రంగంలోకి ఎమ్మెల్సీ కవిత

అయితే కౌన్సిలర్ల మధ్య నెలకొన్న చిన్నచిన్న సమస్యల నేపథ్యంలోనే అవిశ్వాసం ప్రతిపాదించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కవిత రంగంలోకి దిగారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీఆర్ఎస్ కౌన్సిలర్లతో సయోధ్య సమావేశం నిర్వహించారు. పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులో అందరికీ స మానావకాశాలు ఉంటాయని భరోసా కల్పించారు. త్వరలోనే పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్, నాయకుడు గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు. అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయాల్సిన ఈతరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు కౌన్సిలర్లు వెనక్కితగ్గారు. బుధవారం నాటి ఓటింగ్‌లో పాల్గొనబోమని అక్కడికక్కడే ప్రకటించారు.

కౌన్సిలర్లు గైర్హాజరు..

జగిత్యాల మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానంపై సమావేశం నిర్వహించారు. జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్ సమావేశం ప్రారంభించారు. సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లతో పాటు, ఇద్దరు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. అవిశ్వాసం తీర్మానంపై సంతకం చేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు, సంతకం చేయని బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరయ్యారు. 48 మంది కౌన్సిలర్లు ఉన్న కౌన్సిల్‌లో కేవలం 10 మంది మాత్రమే హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయినట్లుగా ఆర్డీవో నర్సింహమూర్తి ప్రకటించారు.

మల్యాల : నూకపల్లిలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ధర్మపురి : వసంతోత్సవ పూజలు నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా వసంత పంచమి

- ఆలయాలు, పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం
- సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

ధర్మపురి/మల్యాల/మెట్‌పల్లి/మల్లాపూర్/జగిత్యాల రూరల్/మెట్‌పల్లి రూరల్/కథలాపూర్/జగిత్యాల టౌన్/కొడిమ్యాల/రాయికల్, ఫిబ్రవరి14: జిల్లాలోని ఆలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం అంగరంగ వైభవంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. శుద్ధపంచమి, సరస్వతీ జన్మించిన రోజైన బుధవారం నూతనంగా బడికి వెళ్లే పిల్లలకు ఆలయాల్లో అక్షరాభ్యాసం చేయించి, అమ్మవారికి ఓడీ బియ్యం సమర్పించారు. చిన్నారులకు ఆలయాలు, పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతీమాత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు సరస్వతీ వేషాధారణలో ఆకట్టుకున్నారు. ధర్మపురి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో అభిషేకం, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. మల్యాల మండలం నూకపల్లిలోని జ్ఞాన విజ్ఞాన సరస్వతీ ఆలయంలో అక్షరాభ్యాసాలకు ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో, విద్యానగర్‌లోని గాయత్రీ మందిరంలో, జగిత్యాల మండలం నూకపెల్లి సరస్వతీ ఆలయంలో, కొడిమ్యాలలోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో, మెట్‌పల్లిలో ఆర్యవైశ్య సంఘం అనుబంధ విద్యా కమిటీ ఆధ్వర్యంలో వాసవి ఉన్నత పాఠశాలలో, జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి సెక్టార్ అంతర్గాం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ జగిత్యాల ప్రాజెక్ట్ సీడీపీవో వీర్ల లక్ష్మి ఆధ్వర్యంలో, కోరుట్లలోని అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతీ, పద్మశాలీ సంఘం కోటి నవదుర్గ ఆలయం, లిటిల్ జీనియస్, శ్రీ సరస్వతీ శిశు మందిరం, వాసంఆ గ్రేట్‌క్లబ్ ఆధ్వర్యంలో, మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో మల్లాపూర్, కథలాపూర్, రాయికల్ మండలాల్లో వంసత పంచమి నిర్వహించారు.

జగిత్యాల టౌన్ : సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పెన్నులతో అమ్మవారిని అలంకరించిన భక్తులు

కోరుట్ల రూరల్ : పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు

కోరుట్లలో శతగళార్చన

- 130 మంది గాయకులతో సంగీతం
- అన్నమయ్య సంకీర్తనలతో వేడుక

సంకీర్తనలు ఆలపిస్తున్న గాయకులు

అన్నమయ్య సంకీర్తనలో పాల్గొన్న స్వప్నారాణి, స్వాతి

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 14: కోరుట్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వాంగ్మయి సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో శతగళార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా 130 మంది గాయకులతో అన్నమయ్య సంకీర్తనలు ఆలపించగా ఆలయం మార్మోగింది. ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక సంగీత అధ్యాపకురాలు స్వప్నారాణి మాట్లాడుతూ.. శాస్త్రీయ సంగీతంలో కర్ణాటక సంగీతం ఒక శైలి అని, సామవేదం నుంచి ఉద్భవించినది పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీతం పట్ల రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందన్నారు. అంతకుముందు వారు వేణుగోపాలస్వామి ఆలయం నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు అన్నమయ్య సంకీర్తనలతో శోభాయాత్ర చేపట్టగా భక్తులు పరవశించిపోయారు. గాయకులకు నిర్వాహకులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, వాంగ్మయి శిక్షణాలయ నిర్వహకురాలు గిన్నెల స్వామి, నాయకులు కొత్త సురేశ్, ఇందూరి సత్యం, తునికి భాస్కర్, గిన్నెల శ్రీకాంత్, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి/ మల్లాపూర్/ వెల్గటూర్/ జగిత్యాల రూరల్/ కోరుట్ల రూరల్/మల్యాల, ఫిబ్రవరి 14: జిల్లాలోని పలు మండలాల్లో ఎంపీడీవోలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పెగడపల్లి, మల్లాపూర్, వెల్గటూర్, జగిత్యాల అర్బన్, రూరల్, కోరుట్ల, మల్యాల ఎంపీడీవోలుగా శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చింతల రవీందర్‌రెడ్డి, వేముల విజయలక్ష్మి, నీర్ల రమాదేవి, వి.రామకృష్ణ, స్వాతి బాధ్యతలు స్వీకరించారు.

16న టీ-లైఫ్ సంస్థ ప్రారంభం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14: మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ కాళ్లమీద తాము నిలబడాలనే ధృడ సంకల్పంతో టీ-లైఫ్ అనే సంస్థను ఏర్పాటు చేశామని, దాన్ని జగిత్యాలలో ఈ నెల 16న ప్రారంభించనున్నట్లు టీ-లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపిర్తి దీపికారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. మహిళా సాధికారికత దిశగా అడుగులు వేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా మ హిళలకు ఆయారంగాల్లో శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా టీ-లైఫ్ మహిళా ఆర్గనైజింగ్ సంస్థను జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

గురుకులం పీడీ ఫలితాల్లో సోని ప్రతిభ

కథలాపూర్, ఫిబ్రవరి 14: భూషణరావుపేటకు చెందిన బుర్రి సోని గురుకులం పీడీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 134వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. సోని మెట్‌పల్లి పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదివారు. కథలాపూర్‌లోని మోడల్‌స్కూల్‌లో ఇంటర్మీడియట్ చదివారు. కోరుట్ల లోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తిచేసి..2020 సంవత్సరంలో బీ.పీఎడ్ పూర్తి చేశారు. సోని గురుకులంలో పీడీ ఉద్యోగానికి ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 14: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. ఈమేరకు బుధవారం వివిధ కాలనీల్లో మురుగు కాలువలను శుభ్రపరిచి ఆయిల్‌బాల్స్, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పిచ్చి మొక్కలను తొలిగించి, చెత్తా చెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ నిర్వహించారు.

జేఈఈలో 'నవ్య' బాలికల ప్రతిభ

జేఈఈ మెయిన్ సెషన్-1లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14: జిల్లా కేంద్రంలోని నవ్య జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు జేఈఈ మేయిన్స్‌లో అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ ఈశ్వర్ పేర్కొన్నారు. కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న అటుకపురం శాలిని, జూపాక మాధురి జేఈఈ మేయిన్స్ సేషన్-1, 2024 ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విద్యార్థినులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 14: వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంస్థల అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగు నీటి సరఫరాపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల పంచాయతీ అధికారులు, ఏఈలతో కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర మాట్లాడుతూ పైప్ లైన్ల లీకేజీలు, మర్మమ్మతులు చేపట్టాలన్నారు. అవసరమైన పనుల కోసం వచ్చే బుధవారంలోగా ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈనెల 25లోగా వందశాతం పన్ను వసులు చేయాలన్నారు. నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని పేర్కొన్నారు. సమీక్షలో జడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, డీఆర్డీవో సంపత్‌రావు, మిషన్ భగీరథ ఈఈ శేఖర్, జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్, పీర్ ఈఈ రహమాన్, డీపీవో దేవరాజ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్లుగా బాధ్యతల స్వీకరణ

మెట్‌పల్లి: బాధ్యతలు చేపడుతున్న మోహన్

కోరుట్ల రూరల్: కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న కమిషనర్ తిరుపతి

మెట్‌పల్లి/కోరుట్ల రూరల్, ఫిబ్రవరి14: మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా మోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది కొత్త కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా తిరుపతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ రాజేశ్వర్ భూపాలపల్లికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ తిరుపతి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ దివాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

ఈజీఎస్ ఏపీవో అనిల్ బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ఫిబ్రవరి 14: పెగడపల్లి మండల ఉపాధిహామీ పథకం ఏపీవోగా అనిల్ బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏపీవో వేణు గొల్లపల్లి మండలానికి బదిలీ కాగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న అనిల్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

వైభవోపేతంగా శివపార్వతుల కల్యాణం

మార్కండేయ ఆలయంలో శివపార్వతుల కల్యాణంలో మాంగల్యాన్ని చూపుతున్న వేదపండితులు

మారుతీనగర్, ఫిబ్రవరి 14: మెట్‌పల్లి పద్మశాలీ మార్కండేయ ఆలయంలో బుధవారం శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం, వేదపండితులు మఠం సంతోష్ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవంలో భాగంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో శివపార్వతుల కల్యాణం, హోమం, అభిషేకార్చన చేపట్టారు.

కనుల పండువగా వెంకన్న కల్యాణం



జోగన్‌పల్లిలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కోరుట్లరూరల్, ఫిబ్రవరి 14: జోగన్‌పల్లిలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం వెంకన్న కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కల్యాణంలో వేదపండితులు కల్యాణచార్యులు, గిరి చార్యులు, వేములవాడ రాజన్న ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాధాగోవర్ధనధారి బ్రహ్మోత్సవం

108 రకాల వంటకాలతో రాధాకృష్ణులకు సమర్పించిన నైవేద్యం

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 14: మెట్‌పల్లి మండలం చౌలమద్ది శివారులోని ఇస్కాన్(హరేకృష్ణ) మందిరంలో వసంత పంచమిని పురస్కరించుకొని రాధాగోవర్ధనధారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం రాధాకృష్ణ మూలవిగ్రహాలకు అభిషేకం, మధ్యాహ్నం 108 రకాల వంటకాలతో నైవేద్యం, మహా హారతి జరిపారు. హాజరైన భక్తులకు విందు భోజన ప్రసాదం వితరణ చేశారు. మందిర నిర్వాహకుడు డాక్టర్ నరహరిదాస్ సనాతన ధర్మం, భగవంతుడి గురించి దివ్య ప్రవచనం చేశారు. ప్రస్తుత కలియుగంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి మార్గమని, ప్రతిఒక్కరూ భగవద్గీతను చదివి కృష్ణతత్త్వాన్ని తెలుసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై 'హరేకృష్ణ' నామస్మరణ చేశారు.

అమర జవాన్లకు నివాళి

అమరులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న భారత సురక్ష సమితి సభ్యులు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14: పుల్వామా ఉగ్రదాడిలో దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన అమర జవాన్లకు జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో భారత్ సురక్ష సమితి సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు అన్నారు. ఉగ్రవాదులు బస్సుపై ఆత్మాహుతి పేలుడు దాడి జరిపి పుల్వామా, కాశ్మీర్‌లోని 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను హత్య చేశారన్నారు. అమర జవాన్ల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, వేముల పోచమల్లు, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, ఎండీ ఖుర్షిద్, ఎండీ షమియుద్దీన్, బొందుకూరి శ్రీనివాస్, సత్తిగౌడ్, కొక్కుల ఆంజనేయులు, శీల గంగారాం, గదాసు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీగా రఘుచందర్ బాధ్యతల స్వీకరణ